# లోకాభిరామాయణం

— మంది జగన్నాథం —

## మన ఆహార సమస్య

అలరుకు అపిపించారు అంతమాట! అన్నమో రామా! అంటే దిక్కులేదు లోగడ, రజకునిమాట పాటించి, సాధ్విని అడవికి తోలిన పుణ్యవి హయాంలోకూడా. అన్నంలేక అల్లాడేజనం అన్నమో రామచంద్రా! అని అలమటించగా, ఆ పినాదం ఆస్లే విర్పిపోయింది.

రామస్వామి, ప్రకాశం, రాజన్ మంత్రులు ఎంత సేపు వాదులాడినా, కీచులాడినా, మనకు నవుల వింతవు. చర్చంతో పనిగడవదు. చర్య అవసరం. మొన్నటి రాష్ట్రీ రాజకీయసభ, నేటి శాసనసభలలో ఆహార సేకరణనుగురించి జరిగే ప్రసంగాలు అధికమైనవి, చర్చలు అప్రస్తుతములు మళ్లీ నాయకులు అందరు ఏకమై డొక్కల్లోబడి గింజలేకపోతే కవాల వీధుల్లోకి వస్తవి.

ప్రతి శాసనసభ్యుడు, ప్రతి రాష్ట్రీయ మిటీ సభ్యుడు, ప్రతిజిల్లా పట్టణకాంగ్రెస్ మెంబర్లు దేశంలోకి బయలుదేరి వెళ్ళి, తలా నాల్గుబస్తాలు సేకరించి తెండయ్యా! సన్నరైతులను అనేక పర్యాయాలు బెదిరించి తెచ్చారని తెలుసును. ధాన్యం మస్తుగ ఎక్కడుందో తెలియనిదెవరికి?

అందరు నాయకులు మనల్ని బ్రతికించడానికైనా కలిసి వ్యవహరించలేరా?

ఇది ఆహారోద్యమం. లోగడజరిగిన కాంగ్రెసు ద్యమంకంటె ఘనతరమైనది. జాతియోగ్యతను పరీక్షించడానికి, మనపారిపాలనా దక్షతను పరిశీలించడానికి ఈ ఉద్యమం ఏర్పడిందనుకోండి. రాబోవు దేశసౌభాగ్యానికి నిర్మాణం చేయడానికి ఇది నాంది. అందరుకలిసి పనిచేయడమే - అభిప్రాయభేదాలున్నా సరే - ప్రజాస్వామికపు సారాంశం. యుద్ధసమయంలో కూడా సాధారణప్రజకి అన్నం పంపిస్తారు నిరాటంకంగా ఉభయపక్షాలు. అది అంతర్జాతీయనీతి. అందుకే నేతాజీ వంగరాష్ట్రానికి ఆహారం సప్లయి చేస్తానని చెప్పినారు. కాని సైరాజ బ్రిటిష్ రాజ్యతంత్రం దానికి అంగీకరించలేదు.

ఆహారోద్యమం తర్వాత సహకారోద్యమం ప్రధానమైనది. బహుళ ప్రయోజక ఉత్పత్తి వినియోగదార్ల సహకారసంఘాలలో లోపాయింటే దిద్ది, పెంచిపోషించి, అందరుకలిసి ఆహారం సేకరిస్తే మనం బ్రతకగలము. లేకుంటే మనకు మోక్షంలేదు.

నాయకులు, మంత్రులు ఈ రెండు సంగతులు గ్రహించి, యుక్తంగా నడచుకుంటే బాగు టుంది.

## దేశకలయిక సాధ్యమా?

నేడు కాకుంటే రేపైనా, భారతదేశం ఏకం అవుతుంది. మనతరంలో కాకపోతే, మరునటి తరంలోనైనా కాకతప్పదు. నీవల్ల, నావల్ల జరిగేదికాదు. చారిత్రక, ఆర్థిక, ఇతరత్రా కలిగే సందర్భాలవల్ల కలయిక జరుగుతుంది—గవర్నరు సరోజినీదేవి.

ఇండియాలో త్వరలో శాంతి చేకూరగలదని నా విశ్వాసం. ఇండియావిభజన శాశ్వతమని నానమ్మకం. తన స్వాతంత్ర్యాన్ని భంగపరిచేయత్నాన్ని పాకిస్తాన్ ఎదిరిస్తుంది. విదేశీపెట్టుబడి, విదేశీ నిపుణుల సహాయం చాలా అవసరం గనక రెంటినీ పాకిస్తాన్ ఆహ్వానిస్తున్నది—ఇస్పహానీ, పాకిస్తాన్ అమెరికా రాయబారి.

ఒకటే ఆశాకిరణం కన్పిస్తున్నది. పురుషోత్తములైన మహాత్మగాంధీ ప్రబోధంవంటి ఉపదేశములే ముక్తిమార్గం. భారతసామాజిక, రాజకీయ ఏకత్వానికి ఆదేదారి—సర్ మీర్జా ఇస్మాయిల్, మాజీ నైజాం దివాన్.

నాఅభిప్రాయం—ఈ జీవగడ్డలోని రెండు దీని కలుపుకర్పే ప్రయత్నం ఎంతత్వరగా మానుకుంటే, అంత శీఘ్రంగా అవి కలుస్తవి. రెండు ఇక రెండే అయినా రెంటినీ కలిపేమార్గాలు కొన్నివున్నవి. మాట్లాడకుండా ఆమార్గాలవెంబడి కృషిచేస్తే అప్రయత్నంగా రెండూ ఏకం అవుతాయి. దీన్నిసవారు కల్పజాలరు. దీనికలలోని బాధితులు బుద్ధిమంతులై ఒకటైతే, కలయికసాధ్యం. ఈసందర్భంలో రైల్వే వర్కర్ అబ్దుల్లామాట నాకునచ్చింది.

"నేను ఒకపేద ముస్లిం కష్టజీవిని. నేను పాకిస్తాన్‌లో 60 రూపాయలు, ఇక్కడ 15 రూపాయలు వేతనంపొందను. కష్టజీవి రె.టా ఒకటే. రె.టా. పరిపాలన యంత్రాన్ని ఎదుర్కొని కష్టజీవి తన అస్తిత్వాన్ని. హక్కులను కాపాడుకోవలెను—" హౌరా రైల్వే వర్కర్ల సభలో ప్రసంగం.

గాంధీజీబోధ, అబ్దుల్లాపిదానం దేశానికి ఆదర్శములు.

## సుడాన్ గుణపాఠం

సుడాన్ విభజన ఇది కొత్తమాట. నవ్యనూతనమైన దేశవిచ్ఛేదన తంత్రం బయల్దేరిన అల్స్టర్‌లో ఇది ఆరంభం. తరువాత చెక్ దేశంలో హిట్లర్ మానస సుదెటెనిజం. ఆ తర్వాత, అంతకుముందు బాల్కనైజేషన్ ద్వారా యూరప్‌లోని బాల్కన్ స్వతంత్రరాజ్యాలను చీల్చడం. జావాలో డచ్ సామ్రాజ్య 'మందా' విధానం. ఈజిప్టులో సుడాన్ విభజన (ఇండియాలోని పాకిస్తానుకు సమానం)

సుడాన్ ప్రాంతాన్ని ఈజిప్టునుంచి చీల్చరాదని ఈజిప్టు జాతీయవాదులంటారు. కొందరు సుడానీ నాయకులను వెనకవేసుకుని అక్కడి బ్రిటిష్ గవర్నర్ జనరల్ 'నా యిష్టం' అని మొండిగా జవాబు చెప్పుతున్నారు. అడ్డంవచ్చినవారిని నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తానన్నారు. ఈజిప్టుసమస్య ప్రపంచరాజ్యసమితిలో చర్చనీయాంశమైవున్నది. దేశంలో ఆవేశంగా జరుగుతున్నది. (ఇండోనీషియా సమస్యను కూడా సమితి పరిష్కరించిందిగదా!) ఈజిప్టు అట్టుడికినట్లు రాలిపోతున్నది.

ఈజిప్టు 'స్వరాజ్యం' అనుభవిస్తున్నదని ఈ సందర్భంలో మరువకూడదు. అందుచేత బ్రిటిష్ వాసనలు మనం ఇక్కడ ఏమీలేకుండా చేసుకోవడం మంచిది. డొమినియన్ స్వరాజ్యం కీర్తమేవ విడిచిపెట్టి పూర్ణస్వరాజ్యం పొందడం, మేలు. ఒకపనిం ఒక భాగమైనా. * * *

పారిశుధ్యంలేదని కాంగ్రెసు మహాసభలను గురించి గాంధీజీ హెచ్చరించారు. అక్కరేగారు, చెక్కడా లేదు. ఆయనఅన్నట్లుగా ఇది రాజకీయవాక్యంలైఉండిలో ప్రయాణికులు చారహాలునకూడా మిక్కిలి చెల్లించిన అగ్గిపుల్లను బయటపారవేయరు. పనికాగానే, పీకనుకూడా దాని సహవాసానికి పంపుతారు. ఒకప్పుడు దారికితే దమ్ముంపారించి కర్రంగా పెట్టెలోనే రెండు అనసములమక్కు నద్దుకి వెలిపేట్లు వేస్తారు. కొందరు పుణ్యాత్ములు లోపలనే ఉమ్మివేస్తారు.

ఇంతవరకు అనేక త్యాగాలుచేసి స్వరాజ్యం సంపాదించాము. అంతకంటె ఎక్కువశ్రమతో, నిర్మాణాత్మకమైన పోరులో కృషిచేసి, దేశాన్ని గట్టెక్కించవలెను. ఇది గమనార్హం. నాయకులు, సేవకులు కతేయవిధిలి, సేవకు పూనుకుంటే, దేశంలో తేనే ఎంతైనా వనిమున్నది.

D.C.M. 77.






ప్రతిపంటతోనూ నేలలో సహజంగా వుండే ఖనిజ పదార్థములు తగ్గిపోతయి,
మనకు మామూలుగా లభించేపంట అభివృద్ధి కావాలంటే తగ్గిపోయే ఖనిజపదార్థాలమొత్తం మళ్ళీ నేలకు చేర్చబడాలి

మీ భూమి తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్‌ఫేట్లు

మీ భూమికి తగినంత ఫాస్‌ఫేటుఎరువులు వెయ్యండి. దానిఫలితంగా మీకు సారవంతమైన పంట ఇమ్మడిగా లభిస్తుంది.

డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు ధాన్యాలు, వరి, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు, చెరకు, బంగాళాదుంపలు, పండ్లు, కూరగాయలు, జొన్న, జనప మొదలైనవాటిని పండించే భూములకు ముఖ్యంగా పనికొస్తాయి.

సూపర్ ఫాస్‌ఫేట్లను గురించి పరిపూర్ణ ప్రయోజనాలకు, వెలలకు రాయండి.

డి. సి. ఎమ్. కెమికల్ వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్‌ఘర్‌రోడ్డు, ఢిల్లీ.

మీధనమునకు భద్రత త్వరపడుడు!

— ప్రతిసంవత్సరము మంచిలాభము పొందుడు —

గొప్ప ఆదాయమును పొందుటకు

పబ్లిక్ కన్సరన్ మంచి తరుణము!

# ఆంధ్రపిక్చర్స కార్పొరేషన్

(లిమిటెడ్)

1 వ లైను — అరండల్ పేట, గుంటూరు.

**మూలధనము 500000 అయిదులక్షలరూపాయలు — జారీచేయుటకు నిర్ణయింపబడిన మూలధనము 5 లక్షలు.**

షేరు 1కి రూ. 50. దరఖాస్తుతో అడ్వాన్సు రూ. 10. అలాట్ మెంటు తదుపరి షేరు 1కి రూ. 15. బ్యాలెన్సు రూ. 25. డైరెక్టర్లు కోరినప్పుడు చెల్లించవలెను. 5 షేర్లు తీసుకొనువారికి కార్పొరేషనులో వోటింగ్ హక్కు గలదు. 10 షేర్లు అంతకుపైన కొనువారు ఎన్నికలో వచ్చుటకు అవకాశమున్నది.

## విజ్ఞప్తి

పై కార్పొరేషను యిటీవల నూతనముగా మన ఆంధ్రజిల్లాలలో పబ్లిక్ (గవర్నమెంటువారివల్ల యీకార్పొరేషన్ అందరు యిండియాను కంపెనీస్ఆక్టు 1913 ప్రకారం నెం 3 గా) రిజిష్టరు కాబడినది.

యీకార్పొరేషనువారు ఆంధ్రదేశంలో బీదలకు ధనికులకు మిక్కిలి అందుబాటులోయుండులాగున స్వల్పమొత్తమునకే షేర్లు నిర్ణయించియున్నారు. ఆంధ్రులు అందరు యీకార్పొరేషనుయందు అభిమానముంచి ఆంధ్రులలో, విద్యావిజ్ఞానము, కళ మొదలగునవి ప్రచారము చేయుటకును, కవులు, గాయకులు, నటకులు మొదలగువారు గొప్ప మహనీయులు పండితులు మొదలగు మన ఆంధ్రులు పట్టణములయందు, చిన్నచిన్న కుగ్రామములయందు నివసించుచూ నిపురుగప్పిన నిప్పు చందంబున ప్రకాశహీనులైయున్న వారిఅభివృద్ధికి అవకాశమిచ్చుటకును మాకార్పొరేషను తోడ్పడి పుద్ధరించవలెను

మనదేశములో యిట్టి చలనచిత్ర పరిశ్రమ విశేష ధనాదాయకరమైనది. అట్టి ఆదాయకరమునకేగాక దేశసౌభాగ్యమునకు, చరిత్రకు, విజ్ఞానమునకు, వేదాంతమునకు, ప్రచారమునకు, సంఘీభావమునకుకూడా వుపయోగించగలదు.

పూర్వము మనదేశమును పాలించినరాజులు దేశమందు ప్రజలలో విద్యావిజ్ఞానము, కళ, నటకులను, గాయకులను, గొప్పకవులను మొదలగువారిని ఆదరించుచుండిరి. అట్టి పోషణ జరుగకుండుటచే ఎట్టిమహనీయులు ఎచ్చటవున్నది తెలుసుకొన వీలులేకయున్నది.

ఇతర దేశములయందు తయారగు చిత్రముల సంఖ్యలో 1/6 వంతు మనదేశమందు తయారగుచున్నవి. మన ఆంధ్రరాష్ట్రమందు అసలే లేవు, ఆంధ్రులు పౌరాణిక, సాంఘిక, వైజ్ఞానికంగా అనేకచిత్రకథల చలనచిత్రములను తయారుచేయుటకు దూరదేశములైన బొంబాయి మొదలగు ప్రదేశములలోని స్టూడియోలపై ఆధారపడి తిరస్కృతయ ప్రయాసలకు గురియై యున్నందులకు మన ఆంధ్రసోదరులు లజ్జపడవలసియున్నది. అట్టి కొరతను మన ఆంధ్రులు యిప్పటికైనా గుర్తెరిగి యిప్పుడు మాచే నిర్మింపబడిన కార్పొరేషనుయందు పూర్తి అభిమానముంచి అభివృద్ధిలోనికి తీసుకొని రా వలెను.

## కార్పొరేషనువారి ముఖ్యోద్దేశములు

1 ఆంధ్రదేశములో బెజవాడ సమీపమున కృష్ణానదీతీరమందు ఫిలిం స్టూడియో నిర్మించుట —

2 చలనచిత్రములు తీయుట —

3 తయారుకాబడిన వివిధ చలనచిత్రములను ప్రదర్శించుటకు టూరింగ్ సినిమా టెంటులను ప్రతిజిల్లాయందు చిన్నచిన్న పల్లెలందు సైతము ఏర్పరచుట —

4 యితరులవల్ల తయారుకాబడిన చలనచిత్రములను తెప్పించి సరసమైన పరసెంటేజితో ప్రతిసినిమాహాలుకు యిచ్చుట —

5 సినిమా సంబంధమగు రేడియోలు, గ్రామఫోనులు, ప్రొజక్టర్సు, యింజన్లు వగైరా యావత్తు పరికరములు షేరుహోల్డర్లుకు ప్రత్యేక ధరలకు యిచ్చుట —

6 సినిమాహాలులులేని చిన్నగ్రామములందు పరమనెంట్ హాలులునిర్మించుట — యింకా అనేక సినిమా సంబంధమైన యావత్తు వ్యాపారము చేయబడును — షేరుహోల్డర్లు, మంచి ఆదాయము పొందుటకు అవకాశము కల్గియున్నది — పై కార్పొరేషనులో షేర్లు పూర్తికాకముందే మీదరఖాస్తుల పంపి లాభములు పొందండి —

## ప్రస్తుతము తీయబోవు చలనచిత్రములు.

దాస్యవిముక్తి — సవతిపోరు — గర్వభంగం(?) — శ్రీకన్యకాపరమేశ్వరీమహాత్మ్యం — యీసాంఘిక పౌరాణిక చిత్రములలో నటించుటకు అనుభవముగల్గిన నిపుణులగు నటీనటకులు కావలెను. తమ యోగ్యతాపత్రములను ఛాయాచిత్రములతో దరఖాస్తులు వెంటనే పై కార్పొరేషనువారికి చేరులాగున సంపుకోవలెను. వివరములు యీదిగువ బ్రాంచిఆఫీసులనుండిగాని కార్పొరేషను వుద్యోగులనుండిగాని తెలుసుకొనగలరు.

N. B లోగడ నటకులనిమిత్తం పంపుకోబడిన దరఖాస్తులకు, యిప్పుడుపంపు దరఖాస్తులకు యింటరువ్యూతారీఖు త్వరలో తెలుపబడును. అప్పుడు కార్పొరేషను ఆఫీసులోహాజరై సెలక్షనులో పాల్గొనవలయును. సెలక్షనులో ఆమోదంపొందు నటీనటకులనుమాత్రం చలనచిత్రపరిశ్రమమునకు తీసుకొనబడును ఆలసించక వెంటనే దరఖాస్తులుపంపి తమ పేరులను రిజిష్టరు చేసుకొనండి. సినిమాప్రదర్శనములకు పనికివచ్చు పౌరాణిక — సాంఘిక గాధలను వ్రాయుకవులనుకూడా తగు అభివృద్ధిలోనికి తెచ్చుట మా ఆశయము. చలనచిత్రములకు పనికివచ్చు మంచికథలు, పాటలు తయారుచేసిపంపిన కవులకు బహుమానములివ్వబడును.

## బ్రాంచ్ ఆఫీసులు

1 వై. యస్. ఆర్. ఆంజనేయులు, తిరువూరు.
2 వి. హనుమంతరావు. కర్నూలు.
3 బి. నరసింహమూర్తి, నిడుదవోలు.
4 ఎ. నారాయణరావు. బాపట్ల.
5 జి. సీతారామయ్యగుప్త, చిలకలూరుపేట.
6 పెనుమూడి సూర్యనారాయణగారు, చీఫ్ఏజెంటు, ఉత్తరసర్కార్.
7 కందనేని శివరామయ్యచౌదరి, విజయనగరం — C/o పూర్ణాథియేటర్.
8 వి, వీరభద్రరావు, ( x inn ) విశాఖపట్టణం. C/o పూర్ణాథియేటర్.
9 (దశావతారము ఫిలిం మ్యూజికల్ డైరెక్టరు అయిన)
వి. జె గోపాలసింగ్. ఆర్గనైజరు, గుంటూరు.

### సెక్రటరీ

కె. వి. రాధాకృష్ణమూర్తి. B. Com. A. C. C. S. London.

### అకౌంటెంట్

టి. హెచ్. వి. యస్. ప్రసాదరావు, చీరాల.

## ప్రతినిధులు

1 పోగుల కామయ్య. (Camp) పెద్దూరు, వంగోలుతాలూకా.
2 యం శ్రీరాములు, కారుమూరు - రేపల్లె తా॥
3 మంచాల ఆనందరావు. మునిపల్లె. బాపట్ల తా॥
4 పి. దేవదానం, బాప్టిస్టుపాలెం - బెజవాడ.
5 జి. పుల్లయ్య. బ్రాడిపేట - గుంటూరు.

### ప్రత్యేక ప్రతినిధులు

1 కామరాజు రామమోహనరావు — పేరాల
2 అన్నం ఆదినారాయణ — జేతవూడి.
(గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ కార్యదర్శి)
3 వంకమామిడి రామచంద్రరావు — చీరాల
4 వేంమూరి విశ్వేశ్వరశాస్త్రి — చీరాల
5 నందిరాజు సూర్యనారాయణ — నెల్లూర్
6 బుడిరాజు వాసుదేవమూర్తి —
(చీరాల ప్రొద్యూసర్ల — విస్సామల్ల కో. సొ. డైరెక్టరు)
7 లంకా నరసింహం — ముండ్లమూరు (దర్శి తా॥)
8 ఆత్మూరి పట్టాభి — భట్టిప్రోలు

కె. యల్. నారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

Telegrams: BEAUTY
GUNTUR.

N. B: పై కార్పొరేషను తరఫున ముఖ్యమైన పట్టణములలో, జిల్లాలలో బ్రాంచిమానేజర్లు, ఏజెంట్లుకావలెను. బ్రాంచిమానేజరుకు ప్రతినెల రు. 250. ఏజెంట్లకు రు. 62-8-0. జీతము యివ్వబడును. షరతులకు వెంటనే వ్రాయుడు కొద్ది కాలముమాత్రమే గలవు.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Danduvari St. & 99 Thipparajuvari St, Nellore.